బ్యాంకు ఖాతాల్లో సొమ్ము పొందే అవకాశం

ప్రజాశక్తి-కాకినాడ

'మీ డబ్బు – మీ హక్కు' నినాదంతో భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోందని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సిహెచ్ఎస్వి.ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాలతో బ్యాంకు ఖాతాల్లో ఉండిపోయిన సొమ్మును తిరిగి పొందేందుకు భారత ప్రభుత్వం అవకాశం కల్పించిన నేపథ్యంలో ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ మార్గనిర్దేశం మేరకు ఈ నెల 14న కాకినాడ లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కాకినాడ పట్టణం తిలక్ స్ట్రీట్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో ప్రత్యేక శిబిరం ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పది ఏళ్లు, అంతకు మించి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును బ్యాంకులు అర్హులైన బ్యాంకు ఖాతాదారులకు తిరిగి ఇచ్చేస్తాయన్నారు.

అరకొర వేతనాలతో అవస్థలు

- జిజిహెచ్ సెక్యూరిటీ సిబ్బంది కడగండ్లు
- కాంట్రాక్టు సంస్థ ఇష్టారాజ్యం
- జిఒ ప్రకారం చెల్లించని వైనం

కాకినాడ జిజిహెచ్‌లో సెక్యూరిటీ సిబ్బంది

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

నిత్యం వేలాది మంది పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు వైద్య సేవలు పొందుతున్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్)లో సెక్యూరిటీ సిబ్బంది అరకొర వేతనాలతో అవస్థలు పడుతున్నారు. కొత్త కాంట్రాక్టు సంస్థ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో సిబ్బందికి చుక్కలు కనిపిస్తున్నాయి. అరకొర వేతనాలను మాత్రమే ఇస్తూ ప్రభుత్వ జిఒలను అపహాస్యం చేస్తున్నారు. అవి కూడా సకాలంలో చెల్లించని పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రి అవసరాలకు తగ్గ సిబ్బందిని ఏర్పాటు చేయకుండా కుదించి విధులను కేటాయిస్తున్నారు. దీంతో జిజిహెచ్ ఆవరణలో ఇటీవల చోరీలు జోరుగా సాగుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వారిపై వెల్లువెత్తుతున్నాయి.

కాకినాడ జిజిహెచ్‌కు వివిధ ప్రాంతాల నుంచి రోజుకి 2500 నుంచి 3 వేల మంది వరకు రోగులు వస్తుంటారు. మూడు షిఫ్టుల్లో రోజుకి 10 గంటలకు పైనే నిలుచుని ఆరుబయటే ఎండా, వానను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నా తమకు కొత్త కాంట్రాక్టు సంస్థ అన్యాయం చేస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాల్లో కోతలు విధిస్తూ తమ కష్టాన్ని మింగేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. దీనిపై అనేకసార్లు అధికారులకు, కాంట్రాక్ట్ సంస్థకు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు.

వేతనాల్లో కోతలు

ఈ ఏడాది జూన్ నుంచి సెక్యూరిటీ నిర్వహణకు పభుత్వం కార్తికేయ అనే కొత్త కాంట్రాక్టు సంస్థను ఏర్పాటు చేసింది. కొందరు ప్రభుత్వ పెద్దల సహకారంతో ఈ సంస్థ సిబ్బంది వేతనాల్లో కోతలు విధిస్తోంది. ఇఎస్ఐ, పిఎఫ్‌లతో కలిపి సెక్యూరిటీ గార్డులకు రూ.18,600, సూపర్‌వైజర్లకి రూ.21,506, సెక్యూరిటీ ఆఫీసర్‌కు రూ.40 వేల చొప్పున వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని టెండర్ నిబంధనల్లో వైద్య శాఖ స్పష్టంగా పేర్కొంది. కటింగ్స్ పోను నికర వేతనంగా గార్డులకు రూ.13,960, సూపర్‌వైజర్లకు రూ.16,141, సెక్యూరిటీ ఆఫీసర్లకు రూ.30 వేల చొప్పున జమ చేయాలి. అయితే సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ గార్డులకు ప్రస్తుతం రూ.12,099, సూపర్వైజర్లకు రూ.13,900 మాత్రమే వేతనాలు ఇస్తూ కోతలు విధిస్తోంది. దీంతో నెలకు ఒక్కో గార్డు రూ.1860 కోల్పోతున్న పరిస్థితి ఏర్పడింది. జిజిహెచ్‌లో 240 మంది గార్డులు మూడు షిప్టుల్లో పని చేయాల్సి ఉంది. కానీ ప్రస్తుతం అరకొర మందిని మాత్రమే విధుల్లో ఉంచుతున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాల్లో కోతలు సరికాదని, జిఒ ప్రకారం జీతాలు చెల్లించాలనే తదితర డిమాండ్లతో కొన్ని రోజులుగా సిబ్బంది ఆందోళనలు చేస్తున్నారు. సిఐటియు, ఎఐయుటిసి కార్మిక సంఘాలు వీరికి అండగా నిలిచి కనీస వేతనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

ఆసుపత్రిలో కొరవడిన భద్రత

నిత్యం వేలాది మంది పేద, సామాన్య రోగులు, వారి బంధువులు వచ్చి వెళ్లే జిజిహెచ్‌లో భద్రత డొల్లగా ఉంది. కొన్నిచోట్ల సిసి కెమెరాలు ఉన్నా అవి సక్రమంగా పని చేయకపోవడంతో తరచూ బైకులు మాయం అవుతున్నాయి. సెక్యూరిటీస్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించకపోవడం వల్లే ఈ పరిస్థితికి కారణంగా పలువురు వాపోతున్నారు. ఈ ఏడాది ఎప్పటి వరకు సుమారు 100 బైకులు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. మూడు షిఫ్ట్‌ల్లో సిబ్బందిని నియమించాల్సిన కాంట్రాక్ట్ సంస్థ వారిని కుదించడంతోనే రోగులు వారి బంధువులకు భద్రత లేకుండా పోతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి జిజిహెచ్ సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను, ఇక్కడికి వచ్చే రోగులు వారి బంధువుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

గార్డులకు కనీస వేతనాలు అమలు చేయాలి. అన్ని రకాల సెలవులూ మంజూరు చేయాలి. తరచూ వీరిపై రాజకీయ నాయకుల అనుచరులు దాడి చేస్తున్నారు. అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలి. పిఎఫ్, ఇఎస్ఐతో బాటు వర్షా కాలంలో రెయిన్ కోట్లు ఇవ్వాలి. నిరంతరం నిలుచుని వుంటారు కాబట్టి కొంత సమయం విశ్రాంతి కోసం స్టూళ్లు ఏర్పాటు చేయాలి.

- పలివెల వీరబాబు, సిఐటియు నగర కో కన్వీనర్

వారాంతపు సెలవులు ఇవ్వాలి

గత 15 ఏళ్ల నుంచి ఇక్కడే పని చేస్తున్నాను. వేతనాల్లో కోతలు విధించడం సరికాదు. అదనపు డ్యూటీల బకాయిల వేతనాలు, వారాంతపు సెలవులతో పాటు 21 పండుగ సెలవులను కూడా అమలు చేయాలి. మాకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు రెండు జతలు యూనిఫామ్ కూడా అందజేయాలి.

- కె.భాగ్యలక్ష్మి, సెక్యూరిటీ గార్డ్, కాకినాడ జిజిహెచ్.

కనీస వేతనాలు ఇవ్వాలి

రోజుకి 8 నుంచి 10 గంటలు కష్టపడుతున్నాము. రోగులు వారి బంధువులకు రక్షణగా నిలుస్తున్నాము. మాకు కనీస వేతనాలు అందడం లేదు. పిఎఫ్ ఇఎస్ఐతో కలిపి రూ.18,600 వేతనంగా ఇవ్వాలి.

- లంకే ధర్మారావు, సెక్యూరిటీ గార్డ్, కాకినాడ జిపిహెచ్

శానిటేషన్ వర్కర్స్‌కు సిఐటియు జేజేలు

వర్కర్స్‌ను అభినందిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-కాకినాడ

దశలవారీగా ఉద్యమించి వేతనాలు పెంచుకున్న జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్‌కు సిఐటియు నాయకులు, కార్మికులకు జేజేలు పలికారు. జిజిహెచ్‌లో 2025 అక్టోబర్ 1 నుంచి శానిటేషన్ నిర్వహణ కోసం క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ కాంట్రాక్టు పొందింది. సెప్టెంబర్ నెలలోనే కార్మికుల జీతాలు ఇతర సౌకర్యాలు గురించి చర్చలు జరిపి ఒప్పందం చేసుకోవాలని సిఐటియు అనుబంధ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులకు రాతపూర్వక నోటీసు ఇచ్చారు. అక్టోబర్ 16వ తేదీ నుంచి పలు దఫాలు చర్చల తరువాత కూడా జీతాలు పెంపుదల విషయంలో కాంట్రాక్ట్ సంస్థ ముందుకు రాలేదు. దీంబతో కార్మికులు 10 రోజులుగా విధులు నిర్వహిస్తూ ఆందోళన చేపట్టారు. బుధవారం ఉదయం ఆందోళన తీవ్రతరం చేసిన నేపథ్యంలో కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులకు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులకు సిఐటియు ఆధ్వర్యంలో చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. వర్కర్స్‌కు అదనంగా రూ.1,260 చెల్లించడానికి ఒప్పందం కుదిరింది. పిఎఫ్, ఇఎస్ఐ చట్టప్రకారం చెల్లించాలని, క్యాజువల్ సెలవులు, ఇతర డిమాండ్స్‌పై కూడా రాతపూర్వక ఒప్పందం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ చర్చల్లో సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, నాయకులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, యూనియన్ నాయకులు సిహెచ్.విజయకుమార్, జె.లక్ష్మీ ప్రియ, ఆర్.రమేష్, ఎస్.వాసు, దళాయి దుర్గాప్రసాద్, జి.రవిబాబు, బి.కృష్ణవేణి, ఎం.కుమారి, బి.మంగతాయారు, ఎం.రవి శంకర్, ఎం.ఏసు, జె.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బేబీ రాణి డిమాండ్ చేశారు. గురువారం ఉప్పాడ, అమీనాబాద్, మూలపేటలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బేబీ రాణి, పార్టీ మండల కార్యదర్శి జి.అప్పారెడ్డి మాట్లాడారు. జిల్లాలో, మండలంలో 30 వేల మంది మత్స్యకారులు ప్రత్యక్షంగా, లక్షమంది పరోక్షంగా సముద్రంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ ప్రాంతంలో కాలుష్య పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల సముద్రం కలుషితమై మత్స్య సంపద నశిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్లు వెంటనే పూర్తి చేయాలని, తీర ప్రాంతం పొడవునా రక్షణ గోడ ఏర్పాటు చేయాలని ప్రతినెల ఉచిత రేషన్ ఇవ్వాలని పరిశ్రమల్లో కాలుష్యాన్ని శుద్ధి చేయించి సముద్రంలోకి వదలాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు చంద్రమళ్ల పద్మ, కాళ్ల నాగేశ్వరరావు, సిహెచ్.నారాయణరెడ్డి, అంగర వాసు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

హెల్మెట్, వందేమాతరంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-కాకినాడ

హెల్మెట్ వాడకం, వందే మాతర గేయం ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీని కాకినాడ ట్రాఫిక్ పోలీసులు గురువారం నిర్వహించారు. కాకినాడ జగన్నాథపురంలోని ఎఎస్‌డి ప్రభుత్వ మహిళా కళాశాల కాలేజీ విద్యార్థినులతో కలిసి గురువారం ఈ ర్యాలీ చేపట్టారు. బాలాజీ చెరువు సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్, జగన్నాథపురం పాత బ్రిడ్జి, చర్చి స్క్వేర్ సెంటర్ మీదుగా కాలేజీ వరకూ సాగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ బైకులు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ వాడకం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాక వ్యక్తిగత భద్రతకు ఎంతో అవసరమని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని, ప్రాణాలు రక్షించుకోవచ్చని తెలిపారు. బైకులపై ట్రిపుల్ రైడింగ్, స్టంట్స్ చేయరాదని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, జాబ్ ఆఫర్లు, డిజిటల్ అరెస్టులు వంటి వాటి గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, 100, 1930, 1972 ఫోన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు ఎన్.రమేష్, డి.రామారావు, ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొన్నారు.

15న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరిశుభ్రత, ప్రజా పరిశుభ్రత, పౌరుల భాగస్వామ్యం యొక్క విలువలను ప్రోత్సహించడానికి ప్రతి నెలా మూడో శనివారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, మున్సిపల్ కార్యాలయాల్లో, సంస్థల్లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఈ నవంబర్ 2025 నెల మూడో శనివారం వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత అనే ఇతివృత్తంతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలూ, మున్సిపల్ కార్యాలయాల్లో నవంబర్ 15న స్వచ్ఛంద దినోత్సవం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. బహిరంగ మలవిసర్జన, మూత్ర విసర్జన నిర్మూలనపై దృష్టి సారించి, సమాజ శ్రేయస్సు కోసం మంచి పారిశుధ్య పద్ధతులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడానికి విద్యా సంస్థలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో వాష్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో బహిరంగ మూత్ర విసర్జన, మల విసర్జనను నిరోధించడానికి ప్రచారం చేపట్టాలని సూచించారు. పరిశుభ్రత నిర్వహణ, సురక్షితమైన పారిశుధ్య పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ టాయిలెట్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల చుట్టూ శుభ్రపరిచే డ్రైవ్‌లను నిర్వహించాలన్నారు. పారిశుధ్యం విస్తరించడానికి మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లలో కొత్త కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నీరు, లైటింగ్, శుభ్రపరిచే సాయంతో 24-7 పనితీరును నిర్ధారించడానికి ఇప్పటికే ఉన్న పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ, పునరుద్ధరణ డ్రైవ్‌లను చేపట్టాలన్నారు. పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లు, బస్సు స్టాండ్లలో టాయిలెట్లను గుర్తించి వాటి నిర్వహణ మెరుగు పరచాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారుల వెంబడి క్రమం తప్పకుండా ప్రజా మరుగుదొడ్ల లభ్యత, వాటి నిర్వహణను నిర్ధారించడానికి ఎన్‌హెచ్ఎఐ, రాష్ట్ర రహదారుల విభాగాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా మరుగుదొడ్ల అవగాహన, నిర్వహణ కోసం స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్డబ్ల్యుఎస్, ఎన్ఎస్ఎస్, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-రౌతులపూడి, పిఠాపురం

ఈ నెల 20న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు పిలుపు ఇచ్చారు. గురువారం బలరామపురంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన చలో కలెక్టరేట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, సంక్షేమ బోర్డు పథకాలు నిలుపుదల చేస్తూ 12, 14 మెమో అని తీసుకొచ్చి భవన కార్మికులకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భావన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డు పథకాలు ప్రవేశపెడతామని మేనిఫెస్టోలో పెట్టారని, ప్రభుత్వం వచ్చి సంవత్సరం ఆరు నెలలు పూర్తయినా సంక్షేమ బోర్డు పథకాలు మరిచిపోయారని విమర్శించారు. తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పెండింగ్ క్లెయిములు విడుదల చేయాలని, 50 ఏళ్లు పూర్తియిన వారికి పెన్షన్ ఇవ్వాలని, ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, యగదాసు సత్యనారాయణ, కోటిపల్లి ఆనంద్, సూరిబాబు పాల్గొన్నారు.

రౌతులపూడిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఈశ్వరరావు తదితరులు

పిఠాపురంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాజ్ కుమార్ తదితరులు

పిఠాపురం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిహెచ్.రాజకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక నండూరి ప్రసాదరావు భవన్‌లో నిర్వహించిన మూడు మండలాల కార్మిక సంఘం ముఖ్య నాయకులతో సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాయకులు పప్పుల వీరబాబు, సిహెచ్.సాంబశివ, నందీశ్వరరావు, జి.వీరబాబు, కె.విశ్వనాథం, వి.సత్యనారాయణ, కె.చిన్న పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వైద్య కళాశాలల ప్రయివేటీకరణపై నిరసన

ప్రజాశక్తి-పెద్దాపురం, ప్రత్తిపాడు



సేకరించిన సంతకాలను ప్రత్తిపాడులో ముద్రగడకు అందిస్తున్న పార్టీ నేతలు

స్థానిక దర్గా సెంటర్ పరిసరాల్లో గురువారం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా వైసిపి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కరరావు, ఆరెళ్ల వీరరాఘవ, ఆకుల కృష్ణ బాపూజీ, గడపా శివరామలక్ష్మి, విడదాసరి రాజా, గోళ్ల విజయలక్ష్మి, పప్పుల దుర్గారావు, హరిబాబు, వైసిపి యూత్ కన్వీనర్ కురందాసు సతీష్ కుమార్, వైసిపి చేనేత విభాగం కార్యదర్శి పేరిసెట్టి మృత్యుంజయరావు, స్వర్ణ కుమార్, రఫీ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కత్తిపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో కత్తిపూడి నుంచి 2000 సంతకాలు పూర్తి చేసి మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబుకు అందజేశారు. గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొట్టమొదటగా కత్తిపూడి గ్రామం నుండి 2000 సంతకాల పూర్తి చేసిన నాయకులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు కతజ్ఞతలు తెలిపారు. కోటి సంతకాల కార్యక్రమంతో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడపా సోమేశ్, సప్పా రాంబాబు, చల్లా ప్రసాద్, పెయ్యల కృష్ణ, జీలకర్ర లక్ష్మణ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఒ వంగపండు మురళీధర్ సూచించారు. గురువారం మండలంలో పలు గ్రామాల్లో కల్లాల వద్ద ఆరబెట్టిన ధాన్యంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు తాము పండించిన పంటను నష్టపోకుండా ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధరలకు విక్రయించి లాభాలు పొందాలని మురళీధర్ సూచించారు. సొసైటీల పర్యవేక్షణలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులకు పూర్తి సహకారం అందజేస్తుందని తెలిపారు.

సిసి రోడ్లకు బెర్మ్‌లు నిర్మించాలి

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్ఆర్ఇజిఎస్, పంచాయతీ నిధులతో నిర్మించిన సిసి రోడ్లన్నింటికీ రెండు వైపులా గ్రావెల్‌తో బెర్మ్‌లు వేయాలని సిపిఎం మండల కమిటీ కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో మండలంలో ఉపాధి హామీ నిధులు, పంచాయతీ నిధులతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మించడం సంతోషదాయకమైనా, రోడ్లు వేసినప్పుడు వాటికి ఇరువైపులా గ్రావెల్ వేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించి బెర్మ్‌లు వేయాలన్నారు.

చిట్టూరి చలపతికి పలువురి అభినందన

ప్రజాశక్తి- తాళ్లరేవు

కోరంగి కురంగేశ్వర లయన్స్ క్లబ్ ప్రారంభ అధ్యక్షునిగా ఎన్నికైన చిట్టూరి వెంకట చలపతికి పలువురు అభినందనలు తెలిపారు. సేవా భావం కలిగిన చలపతి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికవడం పట్ల జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చలపతిని సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లు శ్రీను, గంటా దిలీప్, బొంతు మోహన్, నందికోళ్ల శ్రీమన్నారాయణ, గీసాల సత్తిబాబు, పిల్లి మణికంఠ, మోర్త రాంబాబు, పిల్లి పరదేశరావు, అనసూరి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

16న శెట్టిబలిజ సంఘం వన సమారాధన

ప్రజాశక్తి- తాళ్లరేవు

కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 16న శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే పలు కార్యక్రమాల అనంతరం రాత్రి 8 గంటల నుంచి అన్నదానం నిర్వహిస్తామవి తెలిపారు.

విత్తనాలు ఎంఆర్‌పి ధరలకే అమ్మాలి

ప్రజాశక్తి-పిఠాపురం

విత్తనాలు, ఎరువుల, పురుగుమందుల డీలర్లు రైతులకు ఎంఆర్‌పి ధరలకే బిల్లుతో అమ్మాలని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఎన్.విజయకుమార్ స్పష్టం చేశారు. పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాలకు చెందిన విత్తన, ఎరువుల, పురుగు మందుల డీలర్లతో ఆయన గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. డీలర్లు మొలక శాతం నిర్ధారించుకొని రైతులకు బిల్లులతో విత్తనాలు అమ్మాలని, సీజన్లో పంట రికమండేషన్ అనుసరించి రైతులకు యూరియా, ఇతర ఎరువులు అమ్మాలని సూచించారు. అమ్మిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎడిఎ పి.స్వాతి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ ఎ.కృష్ణ భగవాన్ అన్నారు. వేట్లపాలెం శివారు దోమాడపాకలులో గురువారం రాత్రి సిఐ కృష్ణభగవాన్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడారు. ఇటీవల సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంకు ఖాతా నంబర్లు, ఎటిఎం పిన్ నంబర్లు ఎవరికీ ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడే వారికి సముచిత స్థానం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ సత్యప్రభ

పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని ఎంఎల్ఎ వరుపుల సత్య ప్రభ అన్నారు. ఒమ్మంగి లక్ష్మీ ఫంక్షన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎంఎల్ఎ సత్య ప్రభ పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంస్థాగత ఎన్నికల్లో 1200 మందితో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు మెట్ల రమణ బాబు, వెన్నా శివ, కొమ్ముల కన్నబాబు, అమరాది వెంకట్రావు పాల్గొన్నారు.

20 వరకూ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-కరప, పిఠాపురం

కరప మండలంలోని వేళంగి, కరపలో శాఖా గ్రంథాలయాలలో గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి పాట్నీడి వెంకటరంగయ్య తెలిపారు. ఈ వారోత్సవాలు ఈ నెల 20వ తేదీ వరకూ నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులకు గ్రూపుల వారీగా వ్యాసరచన, చిత్రలేఖన క్విజ్ వంటి పోటీలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.పిఠాపురం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో వాత్సవాలు జరగనున్నాయని లైబ్రేరియన్ రేపాక వెంకటరాము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారోత్సవాల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఈ నెల 20న గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకల్లో బహుమతి ప్రదానం చేస్తామన్నారు.

28న ఎపిఎన్‌జిజిఒ ఎన్నికలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఈ నెల 28న ఏలేశ్వరం యూనిట్ ఎన్‌జిజిఒ ఎన్నికలు జరగనున్నట్లు ఏలేశ్వరం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పొన్నాలు, ఎంవిఎస్ వర్మ తెలిపారు. ఈ నెల 15 నుంచి స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో నామినేషన్ల స్వీకరణ, 28న ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికల పర్యవేక్షకులుగా జిల్లా అధ్యక్షుడు జి.రామ్మోహనరావు, సహాయ కార్యదర్శి చార్లెస్ పౌల్, ఎన్నికల అధికారులుగా శ్రీకష్ణ, సురేష్ వ్యవహరిస్తారన్నారు. యూనిట్ పరిధిలోని నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగులు పాల్గొని ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని వారు కోరారు.

భీమేశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామిని గురువారం ఎపి హైకోర్టు న్యాయమూర్తి మల్లికార్జునరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ నందిమండపంలో వేద పండితులు న్యాయమూర్తి మల్లికార్జున కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదం అందజేశారు. ఇఒ బళ్ల నీలకంఠం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్, సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

మురారిలో కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి-గండేపల్లి

మురారి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. మురారి, గండేపల్లి, మల్లేపల్లి, పరిసర గ్రామాల్లో ప్రజలు, కుటుంబ సమేతంగా వచ్చి ఆట పాటలతో ఆనందంగా గడిపి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు, మండవిల్లి వెంకటేశ్వరరావు, మానేపల్లి బంగార్రాజు, కొత్త చినవీరభద్రరావు పాల్గొన్నారు. సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు

దళిత కాలనీలో వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-పెద్దాపురం

ఆనూరు దళిత కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆనూరులో ధర్నా చేశారు. ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 30 ఏళ్లగా దళితులు ఈ కాలనీలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారన్నారు. అనేక పోరాటాల ఫలితంగా కొంతమందికి ఇళ్ల పట్టాలు వచ్చాయని, ఇంకా 40 మందికి పట్టాలు రావాల్సి ఉందన్నారు. ఈ కాలనీలో ఇప్పటివరకు డ్రైన్లుగాని రోడ్లు గాని నిర్మించలేదన్నారు. ఈ కార్యక్రమంలో కె.సతీష్, పైడిమళ్ల నాగరాజు, ఏసన్న, పైడిమళ్ల దయ, మల్లమ్మ, మిరియమ్మ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సూరంపేటలో భారీ అన్నదానం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలోని సూరంపేటలో కనకదుర్గ ఆలయం వద్ద గురువారం భారీ అన్నదానం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెన్న శ్రీనివాస్ తెలిపారు.

విద్యార్థులను సత్కరిస్తున్న యాజమాన్యం

ప్రతిభ విద్యా నికేతన్‌లో క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో గురువారం 'టైనీ ట్రయంప్స్ ఒలింపిక్స్' పేరిట క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌వివిజి.ప్రకాష్, డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ క్రీడాజ్యో వెలిగించారు. ఈ సందర్భంగా అతిథులకు పాఠశాల హౌస్‌ల విద్యార్థులు, బాండ్ ట్రూప్‌లు మార్చ్‌పాస్ట్ ద్వారా గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు మంచాల గగనవర్ష, నురుకుర్తి వైష్ణవి, మట్టపల్లి దేవీ జాహ్నవి, ధర్మవరపు దేవి, బొగ్గుల చందు కార్తీక్, శెట్టిబత్తుల అమృత వైష్ణవిలను ఘనంగా సత్కరించారు. పాఠశాల క్రీడల సెక్రటరీ లంకచోళ బద్రినారాయణ విద్యార్థులచే క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సాయిలక్ష్మి, ప్రిన్సిపల్ టి.సునీత, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీగౌరి పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన ముదునూరి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌ను వైసిపి నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఉద్యమ ర్యాలీ విజయవంతం కార్యక్రమం గురించి వైఎస్ జగన్‌కు మురళీకృష్ణంరాజు వివరించారు. నర్సాపురం పార్లమెంట్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్.జగన్ మురళీకృష్ణంరాజుకు సూచించారు.

వల్లభునికి వెండి పళ్లెం అందజేత

ప్రజాశక్తి-పెద్దాపురం

మండలం తిరుపతి గ్రామంలోని శ్రీ శృంగార వల్లభ స్వామికి గురువారం చిత్రాడ గ్రామస్తులు బోడా వీర వెంకట గణేష్ సూర్య భగవానులు ఒక కేజీ వెండి పళ్లెం అందించారు. దీన్ని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, గోపాలాచార్యులు, ధర్మకర్తల మండలి చైర్మన్ మొయిళ్ల సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు

బస్ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ నూకరాజు

మోటారు వాహన చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - యానాం

ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సు డ్రైవర్లకు స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో మోటార్ వాహన చట్టంపై ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఖాకీ యూనిఫారం ధరించి వాహనాన్ని నడపాలన్నారు. మద్యం సేవించి, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. అతివేగం ప్రమాదకరమని, స్కూల్ పిల్లలను తమ ఇంటి వద్దకు చేర్చే వరకూ డ్రైవర్లు బాధ్యతను వహించాలన్నారు. వాహనాల రికార్డులు సక్రమంగా ఉండాలని, ఇన్సూరెన్సులు విధిగా చేయించాలన్నారు. ట్రాఫిక్ నియామలు కచ్చితంగా పాటించాలన్నారు.

గీసిన చిత్రాలను ప్రదర్శిస్తున్న విద్యార్థిని,విద్యార్థులు

మహిళా సాధికారతపై పోటీలు

ప్రజాశక్తి - యానాం

ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మహిళా సాధికారత అనే అంశాలపై గురువారం పోటీలు నిర్వహించారు. శారద హైస్కూల్లో చిత్రలేఖనం, మహాత్మా గాంధీ బాలుర హైస్కూల్లో క్యారమ్స్, రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో చెస్, నల్లం హైస్కూల్లో బొమ్మల తయారీ, యానాం పబ్లిక్ స్కూల్లో ఉపన్యాస పోటీలను ఆ పాఠశాల ఉపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించారు. విజేతలైన వారికి 14వ తేదీ నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించే వేడుకల్లో బహుమతులు అందజేయనునట్లు మిషన్ శక్తి కో ఆర్డినేటర్ రిపిక తెలిపారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మల్లాడి కృష్ణారావు

21న అస్మిత అథ్లెటిక్స్ బాలికల పోటీలు

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 21న యానాం రీజియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో అస్మిత అథ్లెటిక్స్ బాలికల పోటీలు నిర్వహించనున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు కాపగంటి సుమన్, చింతా వెంకన్న తెలిపారు. 2025-26 బ్రోచర్‌ను పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ యానాం క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో కూడా మెడల్స్ సాధించాలని అందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలేవీ..

ప్రజాశక్తి - జగ్గంపేట

రోగులను చంపే ఆసుపత్రులను సమర్థిస్తారా అని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుక నాగేశ్వరరావు ప్రశ్నించారు. గురువారం స్థానిక పాత వసతి గృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగ్గంపేట శ్రీరామచంద్ర ఆసుపత్రిలో వైద్యుని నిర్లక్ష్యంతో ఇటీవల ఒక వ్యక్తి మృతి చెందాడని, తాను ఫిర్యాదు చేస్తే వైద్యుల నిర్లక్షం కాదని వైద్యాధికారులు తప్పుడు సమాధానం ఇచ్చారన్నారు. మృతుని బంధువులు చేసిన ఆందోళన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జిల్లా వైద్యాధికారులు ఆసుపత్రితో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. రోగులను చంపే ఆసుపత్రులను సమర్థిస్తే ఇంకా ఎంతో మందిని చంపేస్తారని దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించాలని ఆయన కోరారు.

ఐక్యతతో ముందుకు సాగాలి

రాజమహేంద్రవరం రూరల్

విశ్రాంత ఉద్యోగులంతా ఐక్యతతో ముందుకు సాగాలని ఎపిఎస్‌జిఆర్‌ఎ రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి పిలుపునిచ్చారు. గురువారం ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా పోరాడి సాధించుకున్న హక్కులను గత వైసిపి ప్రభుత్వం కాల రాసిందని అన్నారు. ముఖ్యంగా తాత్కాలిక వృత్తి కంటే ఫిట్‌మెంట్ తగ్గించడం, క్వాంటంలో కోత, మరణించిన విశ్రాంతి ఉద్యోగం ఇచ్చే మట్టి ఖర్చుల్లో కోత పెట్టి నరకయాతన పెట్టిందని విమర్శంచారు. పెన్షనర్ల సమస్యలపై ప్రస్తుత ముఖ్యమంత్రితో జరిగిన చర్యలు సామరస్యపూర్వకంగా జరిగాయని తెలిపారు.

గ్రామాభివృద్ధికి తోడ్పడాలి

ప్రజాశక్తి -కరప

గ్రామాభివద్ధికి ప్రజలందరూ తోడ్పడాలని డిఎల్‌డిఒ వాసుదేవరావు కోరారు. కొంగోడులో స్వమిత్వపై గురువారం గ్రామసభ నిర్వహించారు. ఎంపిడిఒ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎల్‌డిఒ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వమిత్వ సర్వే, హౌస్ టాక్స్, తడి-పొడి చెత్తలను వేరుగా చేయాలన్నారు. పంచాయతీకి ప్రతి ఒక్కరు సకాలంలో పనులు చెల్లించాలని, తద్వారా గ్రామాభివృద్ధికి మేలు కలుగుతుందని తెలిపారు. డిప్యూటీ ఎంపిడిఒ సలాది వెంకట శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ అప్పలస్వామి, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు

ప్రజాశక్తి-గండేపల్లి

గృహ నిర్మాణ పత్రాలు అందిస్తున్న టిడిపి నేతలు

కూటమి ప్రభుత్వం ప్రతి అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ పనులను చేపట్టడమే ధ్యేయంగా పని చేస్తోందని టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహన్‌రావు, మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్ తెలిపారు. గురువారం మండలంలోని మురారి గ్రామ సచివాలయ ఆవరణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా గృహ ప్రవేశాలు నిర్వహించారు. మురారి గ్రామానికి చెందిన నీలి కనకలక్ష్మి కుటుంబానికి తాళాలు, నూతన గృహ నిర్మాణం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ మండలంలో 166 గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని తెలిపారు. వారందరికీ ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో తాళాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి చిన్న శ్రీను, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, మురారి సొసైటీ చైర్మన్ చావా చౌదరి, గద్దె అబ్బన్న, ఉండవల్లి బుల్లయ్య, జాస్తి రాధాకృష్ణ, చంద్రాల పెదవెంకన్న ఆత్కూరి రాము, పి.మణికంఠ, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపి నేతలు సమన్వయంతో పని చేయాలి

ప్రజాశక్తి-కోటనందూరు

గృహ నిర్మాణ పత్రాలు అందిస్తున్న టిడిపి నేతలు

విభేదాలను విడిచి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. గురువారం తేటగుంట పార్టీ కార్యాలయంలో టిడిపి నియోజకవర్గస్థాయి విస్తత సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఓర్పు సహనం అవసరమని, చిన్న చిన్న విషయాలను పక్కన పెట్టే అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కలిసి క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను చేరవేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పని చేసిన వారినే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా ఎంపిక చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్, తుని ఎంఎల్‌ఎ యనమల దివ్య మాట్లాడారు. 1500 మందికి వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ నామినేటట్టు పదవులను కేటాయించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ రాజా అశోక్ బాబు, యనమల రాజేష్, చింతమనేని అబ్బాయి, యనమల రాజేష్, కుసుమంచి శోభారాణి, గాడి రాజబాబు, అంకమరెడ్డి రమేష్, షేక్ నవాజ్ జానీ, వెలగా వెంకటకృష్ణారావు, పెనుముచ్చు నాగేశ్వరరావు, చొక్కా అప్పారావు, ఇనగంటి సత్యనారాయణ, టిడిపి పరిశీలకు వెలగా కృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిబ్బంది

చిరు ధాన్యాల సాగు లాభసాటి

ప్రజాశక్తి - జగ్గంపేట

చిరు ధాన్యాల సాగు లాభసాటి అని పెద్దాపురం శిక్షణ కేంద్రం ఎడిఎ మాలకొండయ్య, జగ్గంపేట సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని మల్లిపాకలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో రైతులకు చిరు ధాన్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజల ఆహార అలవాట్లకు తగ్గట్టు రాగులు వంటి చిరు ధాన్యాలు సాగు చేయాలన్నారు. రాగులు ఎకరాకు 10 క్వింటాళు చొప్పున దిగుబడి వస్తుందని, మద్దత్తు ధర క్వింటాకు రూ.4900 ఉందన్నారు. రైతులు గమనించి రాగులు సాగు చేయాలని కోరారు. అనంతరం ఇంద్రావతి రకం విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, జగ్గంపేట వ్యవసాయ అధికారులు సంజీవ్, నరసింహం, సర్పంచ్ జగతం ఆనందరావు, ఎంపిటిసి పైలా శివ రామకృష్ణ, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

150 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - సామర్లకోట

ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

పిఠాపురం రోడ్డులోని ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ చర్చిలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పిఠాపురం సిఎంసి ఆసుపత్రి సహకారంతో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని బివి రాజు, బిఎస్.వందనం ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మందికి సిఎంసి వైద్యులు డాక్టర్ వై.అమృత్‌లాల్ కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య శిబిరంలో కంటికి సంబంధించిన అన్ని వ్యాధులకూ పరీక్షలు నిర్వహించారు. దీనిలో ఆపరేషన్లకు 16 మందిని ఎంపిక చేయగా వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించనున్నట్లు డాక్టర్ అమృత్‌లాల్ చెప్పారు. ఇద్దరికి కళ్లజోళ్లను ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఆసుపత్రి సిబ్బంది శ్రీవాసరావు, నాగమణి సేవలు అందించగా, ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ సంఘం నాయకులు టి.సూర్యారావు, పిట్టా సత్యనారాయణ, ఐఇ జీవన్ కుమార్, బి.జాన్ బాబు, రెవరెండ్ వి.జాన్, టి.రజనీకాంత్, ఎ.రాధాకృష్ణ, డేవిడ్ రాజు, ఎ వీర్రాజు, అందుగుల రాధాకృష్ణ, పచ్చాకుల లోవరాజు, యువత టి.అమర్ కిరణ్, దుర్గాడ ప్రిన్స్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SIDAGAM VEERA VENKATA RAMANA** (new Name), S/o. (Late) Rajarao, resident of D.No.6-45, Basivireddypeta, G.Mamidada, Pedapudi Mandal, Kakinada District - 533 344, Andhra Pradesh. I have changed my name from **SIDAGAM VENKATA RAMANA** alias **VEERA VENKATA RAMANA** (old Name) to **SIDAGAM VEERA VENKATA RAMANA** (new Name). This is for all future purposes.

పేరు మార్పు

నేను, జనిపెల్ల సత్యనారాయణ, S/o. సూర్యారావు, డో.నెం.4-105/14, శ్రీనివాస నగర్, వాకలపూడి, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా - 533 005, ఆంధ్రప్రదేశ్, నా యొక్క కుమార్తె **జనిపెల్ల బున్ని** (పాత పేరు)ను **జనిపెల్లి శృతి వనిత** (కొత్త పేరు)గా మార్చుకున్నాము. కావున నా కుమార్తె పేరును అన్ని ప్రయోజనాల నిమిత్తం **జనిపెల్లి శృతి వనిత** (కొత్త పేరు)గా పిలుస్తారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, రామన్నపాలెం గ్రామ కాపురస్తులైన మంచిలి వెంకన్న, S/o. వీరస్వామి అను నాకు పాస్‌పోర్టు నెంబరు **B 8138956** కలదు. నేను మా ఇంటి దగ్గర నుండి ఆటోలో జిరాక్స్ నిమిత్తం దేవరపల్లి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

మంచిలి వెంకన్న
S/o. వీరస్వామి
రామన్నపాలెం, దేవరపల్లి మండలం
తూర్పుగోదావరి జిల్లా, పిన్: 534313
సెల్: 9346840025, 9490651162

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), వారి కోర్టులో
O.S.No. 173/2023
Between :
చిట్టూరి నాగశ్వేత, రిప్రజెంటెడ్ బై జి.పి. హోల్డర్ చిట్టూరి విశ్వనాధస్వామి ...వాది
మరియు
దొమ్మేటి దుర్గారావు ...ప్రతివాది
ప్రతివాది:
దొమ్మేటి దుర్గారావు, S/o. వెంకటేశ్వరరావు, వయస్సు 36 సం॥లు, షాపు నెం.1, డోర్.నెం.69-5-15/ఎ, గైగోలుపాడు, రమణయ్యపేట, కాకినాడ - 533005.

పై నెంబర్ దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. సదరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది. సదరు దావాలో మీరు **ది. 17-11-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీకు సదరు దావాలో ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలియచేయవలెను. లేనిచో మీ పరోక్షమున సదరు దావాను శ్రీ కోర్టువారు తీర్మానించుదురని తెలియచేయడమైనది.

ముత్తా వెంకన్న, అడ్వకేట్
కాకినాడ,సెల్: 9063829474

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
H.M.O.P. No. 27/2025
Between:
కాకరపల్లి నాగలక్ష్మి -పిటీషనర్
మరియు
కాకరపల్లి సతీష్‌కుమార్ -రెస్పాండెంటు
టు:
కాకరపల్లి సతీష్‌కుమార్, S/o. అర్జున్, 26 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి, R/o. డో.నెం. 1-29, సింగంపల్లి, రంగంపేట మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు కేసులో పిటీషనర్ తన భర్త అయిన మీపై విడాకులు కోరుతూ పిటీషను దాఖలు చేయడమైనది. సదరు కేసులో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు సమన్లు పంపించినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఆదేశాల మేరకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-11-2025వ తేదీన వాయిదా వేయడమైనది. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 నిమిషములకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కడియాల వి.వి.ఎస్.ఎన్.మూర్తి
ఎ.భవాని, బి.రాంబాబు
కె.హిమబిందు, అడ్వకేట్స్, కాకినాడ
సెల్: 9949394515

మహారాజశ్రీ తుని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 194/2025
బిట్వీన్ :
వాది : సరస్వతి రాజాబాబు
మరియు:
ప్రతివాది : సమయమంతుల స్వప్న, భర్త: పెద శ్రీను, డోరు నెం. 7-15-44, ఇసకలపేట, తుని, తుని మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావా యందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారంగా ప్రతివాదికి అనేక పర్యాయములు కోర్టు ద్వారాను మరియు పోస్టల్ ద్వారాను సమన్లు పంపియున్నప్పటికీన్నీ, తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున **ది. 28-11-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ముందు వకీలు గారి ద్వారా గాని మీరు స్వయముగా గాని హాజరు కాగలరు. రాని యెడల మీ పై పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
శ్రీ కోర్టు వారి అనుమతితో
ఎ. విజయలక్ష్మి
అడ్వకేట్, దివాణం వీధి, తుని
తుని సెల్: 9010374668
తే:13-11-2025

మహారాజశ్రీ తుని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 202/2025
బిట్వీన్ :
వాది : వాడపర్తి సుబ్బారావు
మరియు:
ప్రతివాది : సమయమంతుల స్వప్న, భర్త: పెద శ్రీను, డోరు నెం. 7-15-44, ఇసకలపేట, తుని, తుని మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావా యందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారంగా ప్రతివాదికి అనేక పర్యాయములు కోర్టు ద్వారాను మరియు పోస్టల్ ద్వారాను సమన్లు పంపియున్నప్పటికీన్నీ, తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున **ది. 21-11-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ముందు వకీలు గారి ద్వారా గాని మీరు స్వయముగా గాని హాజరు కాగలరు. రాని యెడల మీ పై పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
శ్రీ కోర్టు వారి అనుమతితో
ఎ. విజయలక్ష్మి
అడ్వకేట్, దివాణం వీధి, తుని
తుని సెల్: 9010374668
తే:13-11-2025

UMA EDUCATIONAL & TECHNICAL SOCIETY
COLLEGE OF SPECIAL EDUCATION
(Recognized by RCI, New Delhi, Affiliated by Adikavi Nannaya University)
Uma Manovikas Nagar, Vakalapudi, KAKINADA - 533 005.
Ph.No. 0884-3560844, 94912 20349, 94401 19828
ADMISSION INTO B.ED.SE(ID) "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS
Applications are invited from the eligible candidates for B.Ed. Special Education (ID) Course under Management Quota & Spot Admission for the year 2025 - 26.
College Status : Non-Minority
Intake : 30
College Vacancy Position
Category A Left over Seats (Spot) : **3 + 1 (EWS)**
Category B Management Quota : **7**
Eligibility : Bachelor Degree or P.G with 50% Marks for OC, 40% Marks for BC, SC, ST with or without Ed.Cet - 2025.
Photo Copies : SSC, Intermediate Marks, Degree or PG Marks Lists, O.D.s, Study Certificates and Caste Certificates, TC should be submitted to the college office by Personally between **10.00 A.M. to 4.00 P.M. on or before 15-11-2025.**
- S.P. Reddy, Executive Director and Correspondent

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 49/2022 in O.S. 290/2018
Between:
కర్రి మెహర్ శాంతి, W/o. రాజశేఖరరెడ్డి, డో.నెం. 7-19, అర్తమూరు, మండపేట మండలం, కోనసీమ జిల్లా. ...DHr
మరియు
To:
వంక వెంకట్రావు, S/o. సత్యనారాయణ, డో.నెం. 28-2-34, మఠం వీధి, మండపేట (మండలం), కోనసీమ జిల్లా. ...JDr
వేలం నోటీసు
పై నెంబరు E.P., DHr/ వాది మీపై E.P. షెడ్యూల్ ఆస్తి యొక్క విక్రయమునకు గాను మనవి చేసుకునియున్నారు. గనుక విక్రయ ప్రకటన యొక్క షరతులను నిర్ణయించుటకు గాను మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినప్పటికి మీరు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. సదరు E.P. ది. 21-11-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు **ది. 21-11-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** సదరు కోర్టు నందు హాజరై మీ వాదనను దాఖలు చేసుకోవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షమందు సదరు E.P. తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీమతి కె.వి.సత్యవాణి, అడ్వకేటు
రామచంద్రపురం రామచంద్రపురం
ది.12-11-2025 సెల్: 9392756767

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, KAKINADA
A.S. No.146 / 2025
Between:
I.Teppala Appa Rao (Died) and 4 Others (Amended as per orders in I.A.No.1795/2023 in O.S.No.740/2018 dt.12-01-2024) ...Appellants
and
Teppala Nagamani and 2 others ...Respondents
Respondents:
1) Teppala Nagamani, W/o Late Srinivas, aged 44 years, Housewife, R/o D.No.62-4-1, J.Ramaraopeta, Jagannaickpur, Kakinada, KJCJ
2) Teppala Hemanth, S/o Late Srinivas, aged 19 years, Student, R/o D.No.62-4-1, J.Ramaraopeta, Jagannaickpur, Kakinada KJCJ
3) Teppala Sahitya, D/o. Late Srinivas, aged 14 years, Student, R/o D.No.62-4-1, J.Ramaraopeta, Jagannaickpur, Kakinada KJCJ (Respondent No.3 is being minor rep by their natural Mother 1st Respondent) i.e.,Teppala Nagamani
I am instructed by Hon'ble III Additional District Judge, Kakinada in the above matter the Respondents i.e., Tappala Nagamani, Tappala Hemanth and Teppala Sahitya being minor rep by her Natural Mother Teppala Nagamani did not choose to receive the Appeal Summons to contest the above mentioned Appeal. The Hon'ble III Addl. District Judge, Kakinada directed the Appellants to give Paper Publication to the Respondents to inform them to appear before this Hon'ble Court on **18-11-2025** at **10.30** AM either by engaging Advocate or personally appear before this Hon'ble Court to contest the matter. Otherwise the above mentioned Appeal i.e., A .S.No. 146/2025 will be heard and necessary will be passed according to Law.
H.VISWANATH, Advocate
G4, Sri Lalitha Heights, #8-23-2, Jammalamadakavari Street, Gandhinagar, Kakinada, Cell: 9866302686

వేలం ప్రకటన
మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ
E.P.No.208/2023 in O.S.No.1082/2021
Between:
వెంట్రాప్రగడ వెంకట సత్య గంగాధరరావు...DHr
మరియు
భూర్తి నాగరత్నం ..JDr
పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటిషన్‌లో DHr తన డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు గాను JDr తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.**21-11-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టునందు బహిరంగ వేలం జరుగును. సదరు వేలంపాటలో పాడుకొనదలచినవారు వేలపు యిస్తిహార్లు షరతులకు లోబడి పాడుకొనవచ్చును. వివరములకు పై శ్రీకోర్టువారి ఆఫీసు నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవచ్చును.
షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రారువారి కార్యాలయ పరిధిలో చేరిన, కరప మండలం, నడకుదురు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, నడకుదురు గ్రామం తాలూకు సర్వే నెం.97రు దాఖలా 230 చ॥గ॥లు లేక 192.3 చ॥మీ॥లు నివేశన స్థలము అందు డో.నెం.2-218రు గల బంగాళా పెంకుటి ఇంటికి కొలతలు, హద్దుల వివరము: **తూర్పు:** అ.28.0 అం.లు లేక 8.5 మీ.లు - రోడ్డు, **పడమర:** అ.28.0 అం.లు లేక 8.5 మీ.లు - లింగం త్రిమూర్తులు గారి స్థలం, **దక్షిణం:** అ.74.0 అం.లు లేక 22.5 మీ.లు - సందు మార్గం, **ఉత్తరం:** అ.74.0 అం.లు లేక 22.5 మీ.లు - సందు మార్గం. సదరు హద్దుల మధ్యస్థమైన 230 చ॥గ॥లు స్థలము అందు ఎసెస్‌మెంట్ నెం.299, డో.నెం.2-218రు గల బంగాళా పెంకుటి యిల్లు, సమస్త యాజిమెంటు హక్కులతో సహా.
DHr Value: Rs.10,00,000/-
Amin's Value: Rs.35,00,000/-, JDr Value: Not given
పప్పు పాపిరెడ్డి, అడ్వకేటు
డో.నెం.31-1-27, రంగయ్యనాయుడు వీధి
సూర్యనారాయణపురం, కాకినాడ, సెల్: 9182605678

వేలం ప్రకటన
మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 2 of 2023
O.S. No. 392 of 2016
Between:
బొల్లు అనే కోమలి నాగ రాజ్యలక్ష్మి, భర్త: రామకృష్ణ, వయస్సు 35, ఇంటి నంబరు: 8-152, కొంతమూరు గ్రామం, రాజమహేంద్రవరం రూరల్. ...D.Hr
AND
1. కర్రి సత్యనారాయణ, తండ్రి: తాతబ్బాయి, వయస్సు 56, ఉద్యోగి, ఇంటి నంబరు: 3-23, 3వ వార్డు, గోకవరం.
2. కర్రి శివకుమార్, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 32, ఇంటి నంబరు: 3-23, 3వ వార్డు, గోకవరం. ...J.Drs
పై నంబరు Execution గ్రంథంలో డిక్రీ హోల్డర్ తన డిక్రీ బాకీ నిమిత్తం Judgement Debtors యొక్క షెడ్యూల్ ఆస్తిని వేలం వేసి డిక్రీ బాకీ రాబట్టుటకు గాను శ్రీ కోర్టు వారు **ది. 27-11-2025వ తేదీ వాయిదా వేసియున్నారు.** కావున సదరు వేలంలో పాడుకొనదలచినవారు పై కోర్టులో DHr గార్ని గాని, పై కోర్టు వారిని గాని సంప్రదించవలెను.
వేలం తేది: 27-11-2025
షెడ్యూలు
తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్ రిజిస్ట్రీ, గోకవరం మండలం, గోకవరం గ్రామం, 3వ వార్డు, ఎస్.నెం. 273, టెర్రస్ బిల్డింగ్ డో.నెం. 3-73 in an extent of 294 sq.yards = 246.96 sq.meters కి హద్దులు.
తూర్పు: రాజ వీధి - 63'. **దక్షిణం:** సైట్ ఆఫ్ వాకాడ రాములు - 42'. **పడమర:** ల్యాండ్ ఆఫ్ రేవడ అక్కయమ్మ - 63'. **ఉత్తరం:** సైట్ ఆఫ్ తాళ్లూరి సుధాకర్ - 42'.
DHR విలువ: రూ.8,00,000/-
అమీనా విలువ : రూ.30,00,000/-
మార్కెట్ విలువ రూ. 9,82,000/-
JDR విలువ : ఇవ్వలేదు
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
ఎస్.కుమార్, అడ్వకేట్
రాజమండ్రి శ్యామలానగర్
ది.13-11-2025 రాజమండ్రి

ప్రకటన
నాక్లయింటు అయిన తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రరావుపేట, డోర్‌నెం.18-10-6/2, రాజమహేంద్రవరం కాపురస్తులు అయిన **వేములూరి వీరబ్రహ్మంగారి భార్య వేములూరి రామలక్ష్మి** గారు ఇచ్చిన సంజాయిషిపై యావన్మందికి తెలియ జేయునది ఏమనగా
ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి తూ॥గో॥జిల్లా, శ్రీరామ్‌నగర్, L.B. శాస్త్రిరోడ్డు, డోర్‌నెం. 16-2-2/1 ప్రస్తుత డోర్‌నెం.16-3-3/1 వార్డ్‌నెం.41, శ్రీరామ్ నగర్ రాజమండ్రి కాపురస్తులయిన **కోమలి(లేటు) రామస్వామి (రాము) గారి భార్య కోమలి రాజేశ్వరి వీరి కుమారుడు కుమారై 2. కోమలి లోకేష్, 3. కోమలి భాగ్యలక్ష్మి, వారి ఆస్తి దస్తావేజు నెం. 3924/2016 ది.2-04-2016 SRO రాజమండ్రి** లోగల ఆస్తి వారిది అయి ఉన్నదని అందువలన మా క్లయింటు క్రయ అగ్రిమెంటు వ్రాయించుకొని యున్నారు. కావునా ఈక్రింది షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా అప్పులుగాని వారసత్వహక్కులు గాని కోర్టుకేసులు గాని క్రయ అగ్రిమెంట్‌లు గాని బ్యాంక్ లోన్‌లు గాని ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల **15 రోజులలో** ఈక్రింది తెలిపిన నాక్లయింట్‌కు గాని నాకు గానితెలియజేయవలసిందిగా కోరుచున్నాను. 15 రోజుల తరువాత వచ్చు ఏవిధమైన అభ్యంతరములు నాక్లయింటును బైండ్ చేయవని మరియు నాక్లయింటు నిర్భేధ నిష్ఫేచీ ఆస్తి అని నాక్లయింటు కొనుగోలు చేయుదురని తెలియజేయడమైనది.
షెడ్యూలు:- తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రారువారి ఆఫీసులో చేరిన, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్లో చేరిన, రాజమహేంద్రవరం, 10వ వార్డు,(ప్రస్తుత వార్డు నెం.41) శ్రీరామ్‌నగర్ లో గల టి.యస్.నెం. 30పార్టు దాఖలా డోర్ నెం. 16-3-3/1 & 16-3-3/2ర్లు గల ఆస్తిలో ఉత్తరంవైపు ప్రస్తుత భుక్తప్రకారం ఏకప్రతిగా గల చ॥గ॥ 162-50లు స్థలములో గల డోర్ నెం. 16-3-3/1రు గల రేకుల పైకప్పుతో ఉన్న మేడయిల్లు, స్థలము వగైరాలు యిందుకు **హద్దులు :- తూర్పు** : అ.22-6 లు యీ ఆస్తి తాలుకు ప్రహరీగోడను చేరి యితరుల బిల్డింగ్. **దక్షిణం** : అ.65-0 లు I.T.U వారి ఆఫీసు **పడమర** :అ.22-6 లు రోడ్డు **ఉత్తరం:** అ.65-00 T.N.T.U.C. వారి బిల్డింగ్ యీ హద్దుల మధ్య చ॥గ॥ 162.50ల్కు చ.మీ.135.86 ర్లు స్థలమున్నూ అందలి తలుపులు ద్వారబంధములు, కిటికీలు, అలమార్లు వగైరా పైకప్పుతోవున్న మేడ యిల్లు వగైరా యావత్తు యాజిమెంట్ హక్కులతో సహా నాక్లయింట్ సెల్ నెం.9347122869
ఎ.ఏడుకొండలు,
అడ్వకేట్,ఆర్యాపురం,
రాజమహేంద్రవరం
సెల్.9849446976